క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: జిల్లా బీసీ గురుకులంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో అర్హులైన బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ బియ్యని సుజాత ఆదివారం తెలిపారు. బీసీ గురుకుల జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఒకేషన్ గ్రూప్‌లో సీట్లు ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌లో ఈనెల 12 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు: మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ప్రభుత్వం అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ చేసిందని ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ జి.ఉపేందర్‌రావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 5నుంచి 20వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, 22న వివరాలను ప్రకటిస్తామని, 26న సెలక్షన్ లిస్టు ప్రకటించి 27నుంచి 31వరకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందన్నారు. జూన్ 2నుంచి క్లాసులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేరడలో..

కురవి: మండలంలోని నేరడ గ్రామంలోని మోడల్ స్కూల్/కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీకాంత్ ఆదివారం తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీలో 40 సీట్ల చొప్పున ఉన్నట్లు తెలిపారు. అడ్మిషన్ పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

సారూ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి



నెల్లికుదురు: ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి ఆదుకోవాలని ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన దివ్యాంగుడు చెడుపాక లక్ష్మణ్ అధికారులను వేడుకుంటున్నాడు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన చెడుపాక లక్ష్మణ్‌కు ఇద్దరు కూతుళ్లు, భార్య పిల్లలతో రేకుల గుడిసెలో చుట్టూ పరదాలు వేసుకొని ఉంటున్నాడు. వర్షం వస్తే ఇంటిలోకి పాములు వస్తున్నాయని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నామని లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పింఛన్‌తో కాలం వెల్లదీస్తున్నట్లు కన్నీటి పర్యతమయ్యాడు. ప్రభుత్వం స్పందించి మొదటి విడతలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరాడు.

వేసవి శిక్షణ శిబిరం అభినందనీయం

కేసముద్రం: ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసి, పేద విద్యార్థులకు చదువులో తర్ఫీదు ఇవ్వడం అభినందనీయమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. ఇనుగుర్తి మండలంలోని చీన్యాతండాలో ఎస్‌ఎఫ్‌హెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తండాల్లో చదువుకుని ఉన్నతస్థాయికి ఎదిగిన మోహన్, జయకృష్ణ ఎస్‌ఎఫ్‌హెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచితంగా వేసవి శిక్షణా శిబిరం ఏర్పాటు చేసి, తండా విద్యార్థులకు 15రోజులపాటు బోధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

కిరాణా వర్తక సంఘం కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్ జిల్లా కిరాణా వర్త సంఘం ఎన్నికలు ఆదివారం జిల్లా కేంద్రంలోని కిరణావర్తక సంఘం భవనంలో జరిగాయి. సంఘం అధ్యక్షుడిగా సోమా రత్న శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కొండ్లె బద్రినాథ్, కోశాధికారిగా గుండా మధురెడ్డిలను ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు.

మెగా వైద్యశిబిరం



గార్ల: మండలంలోని బుద్దారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రావూరి నారాయణ, వరలక్ష్మిల జ్ఞాపకార్థం గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరాన్ని వారి కుమారుడు రావూరి వెంకట్రామయ్య ప్రారంభించారు. స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొని 360 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి. సుమారు రూ.65వేల విలువ గల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్యశిబిరంలో విశ్రాంత డీఎంహెచ్‌ఓ రావూరి మాధవరావు, రావూరి వెంకట్రామయ్య, వెంకట్‌రెడ్డి, ఆళ్ల సాంబశివరావు, జితేందర్‌జైన్, రమేష్‌బాబు, స్పెషలిస్ట్ వైద్యులు లలితాశంకర్ పాల్గొన్నారు.

మో‘డల్’ ఇందిరమ్మ ఇల్లు

- నత్తనడకన నిర్మాణ పనులు
- అవగాహన కోసం ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీనాయక్



నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు

నెల్లికుదురు: ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షల నిధులతో నిరుపేద ప్రజలు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేలా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణం పనులు నాలుగు నెలలుగా కొనసాగుతూనే ఉన్నాయి. మేస్త్రీలు రాకనో.. అధికారులకు ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి నిధులు అందకనో.. అధికారులు నిర్లక్ష్యమో తెలువదు కాని నాలుగు నెలలుగా కొనసాగుతూనే ఉంది. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు అందిస్తామని చెప్పి ఎక్కడ పూర్తి చేసి ఇవ్వలేకపోయింది. అలా కాకూడదనే ఉద్దేశంతో కాళీ స్థలం ఉన్న ప్రతీ నిరుపేదకు ఇల్లు నిర్మించుకునేలా ప్రభుత్వం ప్రతి మండలంలో ఒక మోడల్ హౌజ్ నిర్మాణం తలపెట్టింది. నెల్లికుదురు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో జనవరి 16న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ హౌసింగ్ అధికారులు, స్థానిక నాయకులు, అధికారులతో కలిసి మోడల్ హౌస్ నిర్మాణ పనులను ప్రారంభించారు. కాని ఇప్పటి వరకు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతూ గోడల వరకే నిలిచిపోయింది. మండలంలోని వివిధ గ్రామాలల్లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయిపోయినట్లేనని అధికారులు అంటున్నారు. కానీ మోడల్ ఇంటి నిర్మాణం ఇప్పటి వరకు పూర్తి కాలేదు. దీంతో లబ్ధిదారులు ప్రభుత్వం అందించే రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడంపై ఇందిరమ్మ లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. మోడల్ ఇంటి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

జూన్10 నాటికి పూర్తి చేస్తాం..

మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణ పనులకు ఇసుక అందుబాటులో లేక ఇబ్బందిగా మారింది. జూన్ 10వ తేదీ నాటికి మోడల్ ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసి, ఎంపీడీఓకు అప్పగిస్తాం.

\- కె.రాజయ్య, హౌసింగ్ డీఈ

హక్కుల రక్షణకు సార్వత్రిక సమ్మె

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్



మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

నెహ్రూసెంటర్: కార్మికుల హక్కుల పరిరక్షణ, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 20న జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. సామాన్యులపై భారం మోపుతూ కార్పొరేట్ కంపెనీలకు రాయితీలను కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు. మోదీ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు, రాష్ట్ర కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొంటున్నాయని కార్మికుల హక్కుల కోసం జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్, కాసు మాధవి, రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, నాయకులు పాలడుగు సుధాకర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న అజ్మీర వెంకన్న

గార్ల: మండలాల్లో పార్టీలకు అతీతంగా అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఆదివారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీకి చెందిన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేస్తున్నట్లు అఖిలపక్ష పార్టీలు సైతం మొత్తుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇళ్ల ఎంపికలో కేవలం కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారిని ఎంపిక చేస్తే, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

దంతాలపల్లి: మండలంలోని దాట్ల ఉన్నత పాఠశాలలో 2004-05 పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వారు చదువుకున్న పాఠశాలలో తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అనంతరం వారికి విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమిరెడ్డి, వెంకటేశ్వర్లు, చాంప్ల, రమేష్, సైదులు పాషా, పూర్వ విద్యార్థులు యాకన్న , సాంబా, జంపన్న, ఉప్పలయ్య, స్వాతి, సరస్వతి, సునీత, స్వరూప, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా నిర్మించుకుందాం..



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

నెల్లికుదురు: రాజకీయాలకు అతీతంగా సీతారామ మందిరం నిర్మించుకుందామని నిర్మాణ స్ఫూర్తి దాత ఎమ్మెల్సీ తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు అన్నారు. మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో ఆదివారం గ్రామస్తుల సమన్వయంతో నిర్మించనున్న సీతారామ మందిరం నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ, సంధ్యారాణి దంపతులు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడారు. జీపి అవెన్స్ సంస్థ ఎండీ ఫౌండేషన్, సైంటిస్ట్ గాజుల ప్రభాకర్, కోఫౌండర్ పరేందర్ గుడి గర్భాలయంలో మూల విరాట్ విగ్రహాలు అందించే బాధ్యత మదేనని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాధర్ రాజు, వినోద్‌రెడ్డి, గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

కురవి: బూత్ లెవల్‌లో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, మండల ఎన్నికల ఇన్‌చార్జ్ శ్యామ్ సుందర్ శర్మ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. పార్టీ మండల అధ్యక్ష ఎన్నికల కోసం ఐదుగురు కార్యకర్తలు కోడి రామకృష్ణ, భూక్య కృష్ణ, జిన్నా కృష్ణ, బొమ్మగాని నారాయణ, కొణతం వెంకటేష్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీని గ్రామాల్లో విస్తరించేలా ప్రతీ ఒక్కరు పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో కొణతం పెంటయ్య, బుడిగె భద్రసేనాగౌడ్, బుక్క శంకర్‌రావు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

ఖానాపురం: దేశవ్యాప్తంగా జనగణన, కులగణనకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ మాట్లాడారు. కాంగ్రెస్ ఒత్తిడితేనే జనగణన, కులగణనకు ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సహదేవ్, విజయ్, శ్యామ్, ఖలీల్, అనిల్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఛత్తీస్‌గఢ్ సీఎంను కలిసిన హుస్సేన్ నాయక్



మహబూబాబాద్ అర్బన్: ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయిని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ మార్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న గిరిజన ప్రజలు పలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అటవీ ప్రాంతాల్లో వారి స్థితిగతులు గురించి చర్చించారు.

మామిడి రైతులను ఆదుకోవాలి

బయ్యారం: అకాలవర్షంతో నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని వెంకట్రాంపురంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేతికి వచ్చే సమయంలో మామిడి కాయలు రాలిపోయి రైతులు, కౌలుదారులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం సర్వే నిర్వహించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు వెంకన్న, మురళి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..

కురవి: మండలంలోని సూదనపల్లి గ్రామంలో ఇటీవల నీలం వెంకన్న తండ్రి చంద్రయ్య మృతి చెందాడు. ఈ మేరకు ఆదివారం డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

లక్ష్య సాధనలో భగీరథ మహర్షి స్ఫూర్తి



పెద్దవంగర: మహర్షి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కేసముద్రం: ఇనుగుర్తిలో నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దవంగర: లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దుంపల సమ్మయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు శ్రీరాం సుధీర్, సగర సంఘం నాయకులు దుంపల వేణు, కూతురు అనుదీప్, బుచ్చయ్య, కృష్ణయ్య, దేవయ్య, మహేష్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: మండలంలోని మునిగలవీడు గ్రామంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బైస ఉప్పలయ్య, లింగం, స్వామి పాల్గొన్నారు.

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో భగీరథ మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సగర కుల మండల అధ్యక్షుడు నాగలి మురళీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహర్షి చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బేతమళ్ల చంద్రయ్య, జాటోత్ హరిచంద్, సంఘం ఉపాధ్యక్షుడు దుంపల రాజేందర్, కార్యదర్శి కుమారస్వామి, రాజయ్య, సాంబయ్య, సందీప్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



పక్కకు ఒరిగిన విద్యుత్ స్తంభం

గార్ల: గార్ల పట్టణంలోని నిర్మలా హైస్కూల్ సమీపంలో విద్యుత్‌స్తంభం వంగిపోయి ప్రమాదకరంగా ఉంది. ఈ మధ్య కాలంలో వీస్తున్న గాలిదుమారానికి ఎప్పుడు కింద పడిపోతుందోనని, ఇళ్లమీద పడుతుందోనని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు విద్యుత్ సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. ఈ స్తంభం వద్ద విద్యుత్ లైన్ తీగలు సైతం కిందికి ఉన్నాయని, గాలిదుమారం వచ్చినప్పుడు తీగలు ఒకదానికొకటి అనుకున్నప్పుడు మంటలు వస్తుండడంతో భయం వేస్తుందని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంత నిర్లక్ష్యమా?



ప్రమాదకరంగా ఉన్న గుంత

కొత్తగూడ: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో తాగునీరు అందరికీ రావడం లేదని గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదు చేయగా నీటి సరఫరాను క్రమ బద్దీకరించేందుకు గేట్‌వాల్వ్ బిగించాలని నెల రోజుల క్రితం గుంత తీశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు గేట్‌వాల్ ఫిట్ చేయలేదు, మలుపు వద్ద గుంతతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అధికారులు స్పందించి పనులు పూర్తి చేసి గుంత పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన

ఖానాపురం: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన లభిస్తుందని హైస్కూల్ హెచ్‌ఎం చంద్రమౌళి, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు శారద, స్వప్న తెలిపారు. మండలంలోని కొత్తూరులో ఆదివారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అనేక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో పిల్లలను చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని ప్రజలను కోరారు. హెచ్‌ఎం శ్రీధరస్వామి, కార్యదర్శి స్రవంతి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం


ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని హనుమంతుని గడ్డ హనుమాన్ దేవాలయాన్ని ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకునే విషయాన్ని పరిశీలించాలని హనుమాన్ భక్తమండలి కమిటీ సభ్యులు చుక్కల నరేష్ కోరారు. అంజన్న దేవాలయం వద్ద ఆదివారం నరేష్ మాట్లాడుతూ దేవాలయానికి సంబంధించిన మన్యం భూములు ఆక్రమణకు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. కార్యక్రమంలో హనుమాన్ భక్త మండల కమిటీ సభ్యులు దేశబోయిన రవికుమార్, సుమన్ యాదవ్, మానక సునీల్ యాదవ్ పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

గార్ల: కార్మిక హక్కుల సాధన కోసం అమరవీరుల పోరాట స్ఫూర్తితో యువత ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని ముత్తితండా గ్రామంలో శనివారం రాత్రి మేడే వారోత్సవాలను ఆయన ఘనంగా నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అలువాల సత్యవతి, నాయకులు హరి, ఇమ్మడి గోవింద్, కిషన్, పూల్‌సింగ్ పాల్గొన్నారు.

విశ్రాంత హోంగార్డ్ అదృశ్యం.. కేసు నమోదు



గార్ల: మండలంలోని రాంపురం పంచాయతీ పులిగుట్టతండాకు చెందిన విశ్రాంత హోంగార్డ్ గూగులోత్ సోమ్లా నాయక్‌పై అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా ఆదివారం తెలిపారు. వివరాలిలావున్నాయి. రాంపురం పంచాయతీ మాజీ సర్పంచ్ తారాబాయి భర్త అయిన సోమ్లానాయక్ వారం రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. నాటి నుంచి బంధువులు, చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా ఇతని ఆచూకీ లభించలేదు. సోమ్లా నాయక్ కుమారుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆర్థికసాయం

కురవి: మండలంలోని రాజోలు శివారు హరిదాసు తండా జీపీ పరిధిలోని బాలుతండాలో గుగులోత్ మధు అనారోగ్యానికి గురి కావడంతో విజయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాలోత్ రామారావు రూ.2వేల ఆర్థికసాయం ఆదివారం అందజేశారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని వీరారంతండాలో స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను సంస్థ బాధ్యులు నిహాల్ కృష్ణ, నిహాల్ కుమార్, నైమిషా, రాహుల్, విశ్వనాథ్ ప్రారంభించారు.

బొడ్రాయి వార్షికోత్సవం



మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి గ్రామంలో బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామ ప్రజలు బొడ్రాయి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించి, డీజే చప్పుళ్లతో బోనం మొక్కులు చెల్లించుకున్నారు.

10న అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన

గూడూరు: మండలం కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ సెంటర్‌లో ఈనెల 10న అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని అంబేడ్కర్ కమిటీ చైర్మన్ కత్తి స్వామి, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపీ బలరాంనాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ హాజరవుతారని వారు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ..

కురవి: మండల కేంద్రం శివారు రేకుల తండా జీపీలో గుగులోతు నెహ్రూ ఆదివారం మృతి చెందాడు. ఈమేరకు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తండాకు వచ్చి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ రాష్ట్ర యూత్ నాయకుడు గుగులోత్ రవినాయక్, మాజీ సర్పంచ్ వినోద్, మాజీ ఎంపీటీసీ నరేష్, నాయకులు దయాకర్, సుధాకర్, బాలు, వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం

నర్సంపేట: కేంద్రంలోని బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతోందని సీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ తెలిపారు. పట్టణంలోని ఓంకార్ భవన్‌లో డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన పార్టీ డివిజన్ కమిటీ సమావేశానికి రమేశ్ మాట్లాడారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిచ్చి నియంతృత్వ పోకడలతో మత రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఈనెల 12 నుంచి పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కన్నం వెంకన్న, కుసుంభ బాబురావు, నాగెల్లి కొమురయ్య, సదానందం, గాజుల వెంకటయ్య, మహ్మద్ మాషుక్, మార్త నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



సన్మానిస్తున్న కాళోజీ వాకర్స్ సభ్యులు

మహబూబాబాద్ అర్బన్: పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 13మంది విద్యార్థులను కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ స్టేడియంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోఏసీజీఈ మందుల శ్రీరాములు, వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మైస శ్రీనివాస్, అధ్యక్షులు ఎస్.వెంకట్‌రెడ్డి, కోశాధికారి విష్ణువర్ధన్, సభ్యులు మధుసూదన్ రెడ్డి, వెంకన్న, వెంకటేశ్వర్లు, సాగర్, నరేష్, దేవ్‌సింగ్ పాల్గొన్నారు.